APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# విద్యుత్ వినియోగంలో పరిశ్రమలకు విధించిన నియంత్రణలు ఎత్తివేత

విశాఖపట్నం, ఏప్రిల్ 30: సంస్థ పరిధిలోని మే 1 నుంచి పూర్తి స్థాయిలో పరిశ్రమలకు విధించిన విద్యుత్ వినియోగంలో నియంత్రణలు ఎత్తివేస్తూ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ అహ్మద్ నదీమ్ శనివారం ఆదేశాలు జారీచేశారు. విద్యుత్ ఉత్పత్తికి డిమాండ్‌కు మధ్య వ్యత్యాసం ఉండడంతో ఏప్రిల్ నెల 7 నుంచి కొన్ని రకాల పరిశ్రమలకు విద్యుత్ వినియోగంలో నియత్రణ విధించారు. ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి పరిస్థితి మెరుగుపడంతో ఈనెల 21 నుంచి విద్యుత్ వినియోగంలో విధించిన నియంత్రణలను ఎత్తివేయడం జరిగింది.

ఈనెల 7నుంచి విద్యుత్ వినియోగానికి ఉత్పత్తికి మధ్య భారీ తేడాఉండడంతో సంస్థ పరిదిలోని కొన్ని పరిశ్రమలకు వారంలో ఒక రోజు విద్యుత్ నిలిపివేత నిబంధనలు విధించారు. 30 హెచ్.పి మరియు ఆపై లోడు కలిగిన ఎక్స్‌ట్రా హైఓల్టేజ్ (ఇహెచ్‌టి), హైవోల్టేజ్ (హెచ్‌టి), లో ఓల్టేజ్ (ఎల్.టి). పరిశ్రమలకు వారంలో ఒక్క రోజు లోడ్ రిలీఫ్ విధించారు. నిరంతరం పనిచేసే సిమెంట్, స్టీలు, ఫెర్రొ ఎల్లోయిస్, కార్బైడ్, వస్త్ర పరిశ్రమలు, జ్యూట్ పరిశ్రమలు మరియు కెమికల్ పరిశ్రమలకు 70 శాతం విద్యుత్ లోడ్‌ను ఇచ్చేవారు 30 శాతం లోడ్ రిలీఫ్ ఇచ్చేవారు.. కోల్డ్ స్టోరేజీలు, పౌల్ట్రీ తదితర పరిశ్రమలకు 90 శాతం విద్యుత్ సరఫరాచేసి 10 శాతం విద్యుత్ వినియోగంపై నియంత్రణ విధించేవారు. ప్రస్తుతం విద్యుత్ పరిస్థితి మెరుగుపడంతో పరిశ్రమలకు విద్యుత్ నియంత్రణలు ఎత్తివేయడంతో పరిశ్రమలు పూర్తి స్థాయిలో ఇక విద్యుత్‌ను వినియోగించుకోవచ్చును. ఈ మేరకు ఆదేశాలను సంబంధిత ఎస్ఇలకు జారీచేశారు.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam,Vizianagaram,Srikakulam,
East Godavari,West Godavari Districts.

PNo: CCW/APEPDCL/Issued on Date:30-04-11